# TARA GOVERNMENT COLLEGE, SANGAREDDY

(AUTONOMOUS)

(ISO 9001:2015 certified)

( District Identified College & District Resource Centre)

(Affiliated to Osmania University & Accredited by NAAC with 'B' grade, 2.75 CGPA)

SANGAREDDY (Dist.), Telangana.

E-mail: prl-gdc-srd-ce@telangana.gov.in Website: https://gdcts.cgg.gov.in

## Criterion VII

## Institutional Values and Best Practices

**7.1.9 Sensitization of students and employees of the Institution to the constitutional obligations: values, rights, duties and responsibilities of citizens. Details of activities that inculcate values; necessary to render students into responsible**




**Tara Government College Sangareddy** sensitises students about the patriotism, roles and responsibilities of citizens. The picture shows the candle rally and tributes paid to the Pulwama martyrs. Paper clipping that was published in the local newspaper is displayed.

# పుల్వామా అమరవీరులకు అశ్రునివాళి



కొవ్వొత్తులను వెలిగిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

సంగారెడ్డి చౌరస్తా: పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు ఎన్‌సీసీ క్యాడెట్లు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం సాయంత్రం స్థానిక ఐబీ వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులను వెలిగించి అమరులకు నివాళులర్పించారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ తారా కళాశాల క్యాడెట్లు, బాలుర, బాలికల జూనియర్ కళాశాలల క్యాడెట్లు, మాజీ సైనికులు, ఎన్‌సీసీ సిబ్బంది, జేసీవోలు, మంజీరా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మాణయ్య, నగర పౌరులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు చెక్కుతో పాటు హామీపత్రాన్ని అందజేస్తున్న శివకుమార్

## రూ.2 లక్షల 16వేలు అందించిన కందివాసి

సంగారెడ్డి చౌరస్తా: పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సైనిక కుటుంబాలకు రూ.2లక్షల 16వేలను అందించి తన ఉదారాన్ని చాటుకున్నాడు కంది మండల కేంద్రానికి చెందిన మన్నె శివకుమార్. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో కలెక్టర్ హనుమంతరావును కలిసిన శివకుమార్ రూ.2 లక్షల 16వేల చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తాను జీవించి ఉన్నంత కాలం ప్రతినెల రూ.1000లను సైనిక నిధికి అందిస్తానని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పిస్తున్న సైనికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న శివకుమార్‌ను కలెక్టర్ అభినందించారు. బాధిత కుటుంబాలకు చేయూతనిచ్చి మనోధైర్యం నింపాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. తనకు తానుగా ముందుకు వచ్చి సహాయాన్ని అందించడాన్ని స్వాగతిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఇది మరికొందరికి స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు. అందరూ ఉగ్రదాడిలో మరణించిన వీర సైనికుల కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం శివకుమార్‌ను అభినందిస్తూ కలెక్టర్ శాలువాతో సన్మానించారు.